మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 28.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 23 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

శుక్రవారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ ఋతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి సాయంత్రం 4-27 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర ఉదయం 10-10 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర. వర్జ్యం: రాత్రి 7-15 నుంచి రాత్రి 8-45 వరకు. రాహుకాలం: ఉదయం 10-40 నుంచి పగలు 12-19 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-23 నుంచి ఉదయం 9-15 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-45 నుంచి పగలు 1-38 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-17 నుంచి తెల్లవారుజామున 5-48 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ఎమర్జెన్సీ.. రాజ్యాంగంపై దాడి



పేపర్ లీక్ నిందితులపై కఠిన చర్యలు

పార్లమెంట్ ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము

ప్రభుత్వం ఇచ్చిన స్క్రిప్ట్ చదివారు: విపక్షం

› 11

ఎలక్ట్రానిక్ రికార్డులు ప్రాథమిక సాక్ష్యాలు

భారతీయ న్యాయ సంహిత -2023పై విశ్లేషణ

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 3 నెలల్లో తేల్చాల్సిందే!

ముగ్గురు ఫిరాయింపుదార్లపై స్పీకర్‌కు ఫిర్యాదు చేసి మూడు నెలలు దాటింది

ఇంతవరకూ నోటీసులైనా ఇవ్వలేదు

గడువు దాటింది.. కాలయాపన వద్దు

సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయండి

హైకోర్టుకు బీఆర్‌ఎస్ నేతల నివేదన

సీనియర్ లాయర్ ఆర్యమ సుందరం వాదన

విచారణ వచ్చే నెల 3వ తేదీకి వాయిదా



జస్టిస్ బీ విజయ్‌సేన్ రెడ్డి

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి గురువారం హైకోర్టులో ఆసక్తికర వాదనలు జరిగాయి. పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడాల్సిందేనని బీఆర్‌ఎస్ తరఫున హాజరైన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అర్యమ సుందరం వాదించారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రకారం అనర్హత పిటిషన్లు దాఖలైన మూడు నెలల్లోగా స్పీకర్ వాటిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆయన గుర్తుచేశారు. ముగ్గురు ఎమ్మెల్యేల విషయంలో తమ పార్టీ గత మార్చి 18న స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ నిర్ణయం వెలువడలేదని, అందువల్ల రాజ్యాంగ నిబంధనల మేరకు హైకోర్టు జోక్యం చేసుకోవాలని ఆయన విన్నవించారు.

హైదరాబాద్, జూన్ 27, (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఖైరతాబాద్, భద్రాచలం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలంటూ హైకోర్టులో వాడివేడి వాదనలు జరిగాయి. పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్ దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లపై జస్టిస్ బీ విజయసేన్‌రెడ్డి గురువారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీ ఆర్యమ సుందరం వాదిస్తారని, మధ్యాహ్నం విచారణ చేపట్టాలని › 3వ పేజీలో

## ఫిరాయిస్తే సీటు గల్లంతే!

ఏడాది క్రితం సీజే చంద్రచూడ్ బెంచ్ సంచలనం

ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ మారితే ఇక సీటు పోయినట్టే

ఫిర్యాదులపై 3 నెలల్లోపే స్పీకర్ నిర్ణయం తప్పనిసరి

లేదంటే వ్యవహారం న్యాయవ్యవస్థ పరిధిలోకి

స్పీకర్లకు మధ్యంతర ఆదేశాలకూ చాన్స్ లేదు

స్పీకర్ల నిర్ణయాలపై న్యాయ సమీక్ష చట్టబద్ధమే

'అనర్హ' ప్రజాప్రతినిధులకు ఒక్కరోజు కూడా పదవిలో ఉండే అధికారం లేదన్న సుప్రీంకోర్టు


ఫిరాయింపులు- అనర్హత కేసుల విచారణకు ట్రిబ్యునల్ ఉండాలని పార్లమెంటుకు సూచన

అనర్హత అంశంపై సుప్రీంకోర్టు విస్పష్ట తీర్పులు

కీలకంగా మారిన రాజ్యాంగ ధర్మాసనం ఆదేశాలు



"రాజ్యాంగంలోని పదో షెడ్యూలు ప్రకారం శాసనసభ స్పీకర్ వ్యవస్థ, ఒక ట్రిబ్యునల్ వంటిది. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్ల మీద వారు నిర్ణీత సహేతుక కాల వ్యవధిలో నిర్ణయం తీసుకోవడం తప్పనిసరి. కొన్ని అసాధారణ సందర్భాలను మినహాయిస్తే, నిర్ణీత కాల వ్యవధి అంటే, అనర్హత దరఖాస్తు ఇచ్చిన తర్వాత గరిష్ఠంగా 3 నెలల లోపలే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది! పదో షెడ్యూలు మేరకు అనర్హత వేటు వేసి, రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయాలంటే, స్పీకర్ 3 నెలల్లోపు నిర్ణయం తీసుకోవడం తప్పనిసరి" - సుప్రీం కోర్టు ధర్మాసనం › 3





## విద్యుత్తు కమిషన్‌పై కేసీఆర్ పిటిషన్ సబబే

- రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ
- అభ్యంతరాలను తోసిపుచ్చిన బెంచ్
- నంబర్ కేటాయించాలని రిజిస్ట్రీకి ఆదేశం
- పిటిషన్‌లోని అంశాలపై నేడు విచారణ
- కేసీఆర్ తరపున సుప్రీం న్యాయవాది ఆదిత్య సోంధి బలమైన వాదనలు



చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే



జస్టిస్ జూకంటి అనిల్ కుమార్

హైదరాబాద్, జూన్ 27 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు కొనుగోళ్లు, థర్మల్ ప్లాంట్ల నిర్మాణంపై జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో విచారణ సంఘం ఏర్పాటును సవాల్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌కు నంబర్ కేటాయించాలని హైకోర్టు నిర్ణయించింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం హైకోర్టు రిజిస్ట్రీకి ఆదేశాలు జారీచేసింది. విద్యుత్తు వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 14న జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో విచారణ సంఘాన్ని నియమించింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్-తెలంగాణ మధ్య విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం ఆరోపించింది. కమిషన్ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విద్యుత్తుశాఖ ముఖ్య కార్యదర్శిని, జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి విచారణ › 7వ పేజీలో

### జియో చార్జీలకు రెక్కలు


27 శాతం వరకు పెంచిన సంస్థ

జూలై 3 నుంచి అమల్లోకి కొత్త టారిఫ్‌లు › 10

### నేడు రవాణా ఉద్యోగుల పెన్‌డౌన్

జేటీసీపై ఆటో జేఏసీ నేత దాడికి నిరసనగా నిర్ణయం

దాడిని ఖండిస్తున్నా: మంత్రి పొన్నం › 3



### 79 వేలకు సెన్సెక్స్ › 10

24 వేలు అధిగమించిన నిఫ్టీ

### పేపర్స్ లీక్ చేయించా!

బీజేపీ మిత్రపక్షమైన ఎస్‌బీఎస్‌పీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు › 11

సోషల్ మీడియాలో వీడియో వైరల్






# ఖమ్మం.. సీతారామం

## ప్రాజెక్టు ట్రయల్ రన్ సక్సెస్

నిన్న కుంభకోణమని నిందించినోళ్లు.. నేడు నీటి పరవళ్లకు దండం పెట్టి ఫొటోలు దిగుతున్నరు. రీడిజైన్ తప్పంటూ నిన్న బురదజల్లినోళ్లు.. ఇప్పుడు ఘనతంతా తమదేనని ప్రచారం చేసుకుంటున్నరు. ప్రాజెక్టుల నీళ్లు తాగుతూ విషంకక్కేవాళ్లు ఉండొచ్చు! నిజం కండ్లముందున్నా చూడలేని కబోదులు మాట్లాడొచ్చు! నిండిన వాగు, పండిన చేను అబద్ధమెట్లయితది? నీళ్లు పారంగా నిండుగా నవ్విన రైతు అబద్ధమెట్లయితడు?.. కాళేశ్వరం కల్ల అయితే.. సీతారామ సత్యమెట్లయ్యింది? కేసీఆర్ జల ఆశయమే కదా.. సీతారామ జలాశయం! చెప్పండి ఇప్పుడు..

**చెరపగలరా కేసీఆర్ ఆనవాళ్లు!**

బీజీ కొత్తూరు పంప్‌హౌస్ నుంచి గోదావరి పరవళ్లు

3 జిల్లాల్లో 10 లక్షల ఎకరాలకు అందనున్న సాగునీరు

కరువును పారదోలే కల్పతరువని రైతుల సంబురాలు

నెరవేరిన కేసీఆర్ జల సంకల్పం

ఖమ్మం, నమస్తే తెలంగాణ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం/అశ్వాపురం, జూన్ 27 : అపర భగీరథుడిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అంకురార్పణ చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ విజయవంతమైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు 'సీతారామ' పేరిట గోదావరిపై ఎత్తిపోతల పథకానికి 2016 ఫిబ్రవరి 16న శ్రీకారం చుట్టారు. భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలంలో రూ.17 వేల కోట్ల అంచనాలతో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బృహత్తర సాగునీటి పథకాన్ని చేపట్టారు. 2016 ఫిబ్రవరి 18న జీవో నెంబర్ 72 ద్వారా రూ.7,926 కోట్ల నిధులను మంజూరు చేసింది. తర్వాత దశల వారీగా నిధులు మంజూరు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ › 7వ పేజీలో



సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌజ్ నుంచి గోదావరి జలాల పరవళ్లు



## కార్యకర్తలనే నాయకులుగా తీర్చిదిద్దుదాం

బీఆర్‌ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పార్టీ అధినేత కేసీఆర్

బీఆర్‌ఎస్‌లో సిపాయిల్లాంటి కార్యకర్తలు.. ఒక్కొక్కరు ఒక్కో బుల్లెట్

కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు గ్రహిస్తరు.. అప్పటిదాక ఓపిక పడుదాం

తెలంగాణ తెచ్చిన ఖ్యాతి కంటే ముఖ్యమంత్రి పదవి పెద్దదేం కాదు › 5

ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి అభిమానులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు తరలివస్తున్నారు. గురువారం తనను కలిసేందుకు వచ్చిన అభిమానులతో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

# సింగరేణిలో జంగ్ సైరన్

## బొగ్గు గనుల వేలంపై ప్రత్యక్ష పోరు.. 1 నుంచి దశలవారీ ఆందోళనలు

- ప్రైవేటీకరణ కోసమే బొగ్గుబ్లాకుల అగ్రాస్
- బీజేపీకి అనుకూలంగా సీఎం రేవంత్ వ్యవహారం
- వేలం వేయకుండా 9 ఏండ్లు కాపాడినం: కేటీఆర్
- సింగరేణికి అండగా బీఆర్‌ఎస్ అని స్పష్టీకరణ

**టీబీజీకేఎస్ పోరుబాట**

- జూలై 1న నల్ల బ్యాడ్జీల ప్రదర్శన, వినతి పత్రాల అందజేత
- 3న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం
- 6న సింగరేణి జీఎం ఆఫీసుల ముందు ధర్నా, వినతి
- 9న గోదావరిఖనిలో మహా ధర్నా.. కేటీఆర్ హాజరు



హైదరాబాద్, జూన్ 27 (నమస్తే తెలంగాణ): సింగరేణిని ప్రైవేటీకరించేందుకే బొగ్గు గనులను వేలం వేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు బొగ్గు గనులను వేలం వేయకుండా ఆపగలిగామని, కాంగ్రెస్, బీజేపీ అధికారంలోకి రాగానే వేలం వేశాయని చెప్పారు. సింగరేణికి ఎప్పుడూ బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని, బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సింగరేణిని కాపాడుకుందామని, పోరాటాలకు అండగా ఉంటామని ప్రకటించారు. గురువారం తెలంగాణభవన్‌లో ఆయనతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు, సింగరేణి ప్రాంతంలోని మాజీ ఎమ్మెల్యేలు, సింగరేణి › 2వ పేజీలో



## తప్పు నాదే!

జీవన్‌రెడ్డి విషయంలో రేవంత్‌రెడ్డి సంజాయిషీ

ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే సమస్య

జీవన్‌రెడ్డి గౌరవానికి భంగం కలగకుండా చూస్తా

ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్య

హైదరాబాద్, జూన్ 27 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి విషయంలో తనవైపు నుంచి తప్పు జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అంగీకరించారు. ఢిల్లీలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ అంశంపై సీఎం సంజాయిషీ ఇచ్చుకున్నారు. జీవన్‌రెడ్డి మనస్తాపానికి గురైన విషయం వాస్తవమేనని అన్నారు. తమవైపు నుంచి ముందస్తుగా తీసుకోవాల్సిన › 7వ పేజీలో

## ఏసీ X వీసీ

ఏసీ బ్యాచ్ (అసలు కాంగ్రెస్) X వీసీ బ్యాచ్ (వలస కాంగ్రెస్)

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రూపు రాజకీయాలు

మహిళా మంత్రుల మధ్య విభేదాలు తీవ్రం

గ్రూపులుగా చీలిపోయిన జిల్లా ఎమ్మెల్యేలు





వరంగల్, జూన్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయం జోరందుకుంటుంటున్నది. ఉమ్మడి జిల్లాలో అసలు కాంగ్రెస్ (ఏసీ బ్యాచ్), వలస కాంగ్రెస్ (వీసీ బ్యాచ్)గా విడిపోయినట్టు కనిపిస్తున్నది. ఓ వర్గానికి మంత్రి సీతక్క నేతృత్వం వహిస్తుండగా, మరో వర్గానికి ఇంకో మంత్రి కొండా సురేఖ నాయకత్వం వహిస్తున్నట్టు నాయకుల్లో చర్చ జరుగుతున్నది. సీతక్క వెంట స్టేషన్ ఘన్‌పూర్, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు ఉండగా.. కొండా సురేఖ వెంట వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, మామిడాల యశస్విని ఉన్నట్టు సమాచారం. లోక్‌సభ ఎన్నికల అనంతరం వరంగల్ జిల్లాలో కాంగ్రెస్‌లోని గ్రూపు రాజకీయాలు బహిరంగంగానే › 10వ పేజీలో

## త్వరలో రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ!

జూలై మొదటివారంలోనే ముహూర్తం.. పీసీసీ చీఫ్ ఎంపికపైనా కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు › 10

4 రోజులుగా ఢిల్లీలోనే రేవంత్.. అధిష్ఠానం పిలుపుతో మళ్లీ ఢిల్లీకి భట్టి.. సోనియాతో మహేశ్‌కుమార్, యాష్కీ భేటీ